క్లుప్తంగా

నిత్యావసరాల పంపిణీ



సరుకులు అందజేస్తున్న కౌన్సిలర్

నర్సంపేట : పట్టణంలోని పదోవార్డులో వరద బాధితులకు స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ ఆదివారం నిత్యావసర సరుకులు అందజేశారు. రామస్వామి, సాంబయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో..



సరుకులు అందజేస్తున్న ఫోరం బాధ్యులు

నర్సంపేటకు చెందిన సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సర్వం కోల్పోయిన బాధితులకు చేయూతనందించారు. ఈ సందర్భంగా పెండెం భాస్కర్, నాడెం శాంతికుమార్, డాక్టర్ జయుడు, రవీందర్‌రెడ్డి, ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మోతె ఇంద్రసేనారెడ్డి, బాల్నె రాజు, వీరమల్ల మాధవరెడ్డి, కోడాటి గోపి, డాక్టర్ నవతకిరణ్‌లు అందించగా ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో బియ్యం, దుప్పట్లు, పండ్లు, ఇతర సామగ్రిని బాధితులకు అందించారు.

బాధ్యతల స్వీకరణ



సీఐకి పూల మొక్క అందజేస్తున్న ఎస్సై

నర్సంపేట రూరల్ : నర్సంపేట ఎస్సైగా చరణ్‌రాజ్ ఆదివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నర్సంపేట టౌన్ సీఐ పులి రమేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై చరణ్‌రాజ్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్సైకి సన్మానం



పర్వతగిరి : ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కల్లెడ చెరువు కట్టతెగి ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని గ్రహించిన ఎస్సై వీరభద్రరావు చెరువుకు గండి పెట్టారు. దీంతో కల్లెడ గ్రామాన్ని ప్రమాదం నుంచి కాపాడిన ఎస్సైని ఆదివారం మామునూరు ఏసీపీ సతీష్‌బాబు, పర్వతగిరి సీఐ శ్రీనివాస్ శాలువాతో సత్కరించి అభినందించారు.

స్నేహితుల ఔదార్యం

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన పిట్టల కార్తీక్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా 1993–94 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన చిన్ననాటి మిత్రులు బాధిత కుటుంబానికి రూ.36,500 ఆర్థిక సాయం ఆదివారం అందించారు. తోటకూరి భిక్షపతిగౌడ్, కంది రవీందర్‌రెడ్డి, జలగం రవీందర్, పోలోజు రాజు, సరిగే శివరాజు, తొగరు గణపతిరెడ్డి, రాము, రవికుమార్, కిరణ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, కుమారస్వామి, తిరుపతిరెడ్డి, తదితరులు ఉన్నారు.

నేడు అవగాహన సదస్సు

చెన్నారావుపేట : మండలంలోని రైతు వేదికలో సోమవారం పండ్ల తోటల పెంపకంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ భారతి తెలిపారు. ఈ మేరకు ఆమె ఆదివారం విలేకరులతో మాట్లాడారు. పండ్ల తోటలు, మొక్కలు నాటే కార్యక్రమం, సీజనల్ వ్యాధులు, గ్రామీణ పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ సదస్సుకు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఎఫ్‌ఏలు, టీఏలు, ఈసీలు హాజరు కావాలని వెల్లడించారు.

బస్సు సౌకర్యం కల్పించాలి



పర్వతగిరి : మండలంలోని రావూరు గ్రామానికి వరంగల్, హనుమకొండ డిపోలకు చెందిన బస్సులు వరంగల్–అన్నారం మధ్య నడిచే సర్వీసులను వయా రావూరు మీదుగా వెళ్లడం లేదని, తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సర్పంచ్ బండి సంతోష్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామస్తులు బస్సును అడ్డగించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రావూరు మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదన్నారు. దీంతో స్పందించిన అధికారులు బస్సు సర్వీసులను రావూరు మీదుగా వెళ్లేందుకు అంగీకరించారు.

రాకపోకలు సాగేనా?



వరద ఉధృతికి కొట్టుకు పోయిన కాట్రపల్లి-వెంకటాపూర్ కల్వర్టు



పంట పొలాల్లో వేసిన ఇసుకమేట

- వరదకు కొట్టుకుపోయిన రోడ్లు, కల్వర్టులు
- పంట పొలాల్లో ఇసుక మేటలు
- లబోదిబోమంటున్న రైతులు

సంగెం : భారీ వర్షాలు, వరదలకు కాజ్ వేలు, కల్వర్టులు, మత్తళ్లు కొట్టుకు పోవడంతో మండలంలో ఇంకా పలు గ్రామాలకు రాకపోకలు సాగడం లేదు. ఎల్గూర్‌రంగంపేట చెరువు మత్తడిని తొలగించడంతో ఎల్గూర్‌రంగంపేట–మొండ్రాయి గ్రామాల మధ్య, కాట్రపల్లి చెరువు మత్తడి ఉధృతికి కల్వర్టు కొట్టుకు పోవడంతో కాట్రపల్లి–వెంకటాపూర్ గ్రామాలకు పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. మరి కొన్ని గ్రామాల మధ్య కల్వర్టులు దెబ్బతిన్నప్పటికీ ఇబ్బందులు పడుతూ ప్రయాణాలు సాగిస్తున్నారు. కాగా వరదలకు కల్వర్టులు దెబ్బతినడంతో కొట్టుకు పోయిన కంకర రాళ్లు, మొరం, ఇసుక కల్వర్టులకు ఎదురుగా, పక్కనే ఉన్న పంట పొలాల్లో మేటలు వేశాయి. ఇసుక మేటల వల్ల పంటలు సాగుచేసుకునే పరిస్థితి లేదని ప్రభుత్వం పరిహారం చెల్లించాలని నష్టపోయిన రైతులు వేడుకుంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఇప్పటికైనా దెబ్బతిన్న కల్వర్టులు మరమ్మతులు చేయించి వాహనాలు, ప్రయాణికులు రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని పలువురు వేడుకుంటున్నారు.

200 ఎకరాల్లో ఇసుక మేటలు

వర్ధన్నపేట : కోనారెడ్డి చెరువుకు ముప్పు వాటిల్లకుండా ఉండడానికి ముందస్తు చర్యగా అధికారులు మత్తడి రాళ్లను తొలగించడంతో మత్తడి వరద ఉధృతితో వర్ధన్నపేట శివారులోని పంట పొలాలు కోతకు గురి కావడంతో పాటు ఇసుక మేటలు వేశాయి. దీనికి తోడు వరి నారుమడులు మునిగి నారుకుళ్లి పోయింది. వరి నాటు కోసం దున్నిన దుక్కుల్లో ఇసుక మేటలు వేశాయి. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. మూడు సంవత్సరాల క్రితం చెరువు కట్ట తెగితే పట్టించుకోకపోవడంతో చెరువు కింద పంట సాగుచేసుకునే పరిస్థితి లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. ప్రజాప్రతినిధుల, అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు గత సంవత్సరం చెరువు శాశ్వత మరమ్మతు చేయడానికి మంజూరు చేసేందుకు రూ.13.60 కోట్ల నిధులు కేటాయించగా పనులు నత్తనడకన చేపట్టడంతో పాటు నాణ్యత లేకుండా చేస్తున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



కుళ్లిన నారు మడిని చూపుతున్న దేవేందర్‌రావు

> సోదరుడితో కలిసి 12 ఎకరాల్లో కొంతభాగం ఆయిల్‌పామ్ సాగుచేసి, వరి సాగుకు నారు పోసుకుని సిద్ధంగా ఉన్నాం. కోనారెడ్డి చెరువు మత్తడి వరద ప్రవాహంతో 10 ఎకరాలు ఇసుక మేట వేయడంతో పాటు నారుమడి కుళ్లిపోయింది. ఆయిల్‌పామ్ మొక్కలు వరదనీటిలో మునిగి ఉన్నాయి. చెరువుకింద సుమారు 200 ఎకరాల్లో ఇసుక మేట వేసింది.
>
> – బొంపెల్లి దేవేందర్‌రావు, రైతు

నర్సంపేటలో ప్రతిపక్షాలకు చోటు లేదు

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

దుగ్గొండి : నర్సంపేట నియోజకవర్గంలో ప్రతిపక్షాలకు చోటులేదని, వారు ఓటు అడిగేందుకు అర్హులు కాదని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందిందన్నారు. నర్సంపేటలో నాలుగున్నరేళ్ల కాలంలో 90శాతం అభివృద్ధి జరిగిందన్నారు. ప్రతి గ్రామం రూపురేఖలు మారాయని తెలిపారు. గ్రామాలలో 80 నుంచి 90 శాతం బీఆర్‌ఎస్ ఓటర్లే ఉన్నారని అందరూ ఐక్యంగా ముందుకు సాగి భారీ మెజారిటీ తీసుకురావాలన్నారు. 100 రోజుల పాటు ప్రతి ఇంటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమాన్ని వివరించాలన్నారు. కార్యకర్తలను కాపాడుకుంటానని వారి అభివృద్ధి, సంక్షేమానికి తనదే బాధ్యత అన్నారు. అనంతరం తిమ్మంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, సంజీవరెడ్డి, కాట్ల భద్రయ్య, వంగేటి అశోక్‌కుమార్, పొన్నం మొగిలి, వంగేటి అశోక్‌కుమార్, రంగారావు, రాంబాబు, కమలాకర్, శ్రీనివాసరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామపార్టీల అధ్యక్షులు, పార్టీ బాధ్యులు పాల్గొన్నారు.

కార్యకర్తలు కృషిచేయాలి

నర్సంపేట రూరల్ : ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని సర్పంచ్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మోరాల మోహన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట మండలంలోని ముత్తోజిపేటలో బీఆర్‌ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. తాళ్లపల్లి రాంప్రసాద్, చాంద్‌పాష, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు పోశాల లక్ష్మీనారాయణ, ఎండీ యాకూబ్ పాష, రఘునాథ్, రమేష్, జాఫర్, రవి, సుదర్శన్, శివ, అనిల్, విజేందర్, సతీష్, రమేష్, రహీం, ఇబ్రహీం, అంకుష్, అక్బర్, వెంకన్న, రవీందర్, సది, షరీఫ్, రాంబాబుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న పంజాల రమేశ్

నర్సంపేట : వర్షాలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి గడ్డం యాకయ్య అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేల చొప్పున పరిహారం అందించాలని, నీట మునిగిన కాలనీలకు నిత్యావసరాలు, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, మియాపురం గోవర్ధన్, పాలక కవిత, ఇల్లందుల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు. వరదల్లో మృతి చెందిన కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా, ఇళ్లు కూలిన వారికి నష్టపరిహారంతో పాటు పక్కా గృహాలు నిర్మించాలని కోరారు. వర్షానికి దెబ్బతిన్న రోడ్లు, డ్రెయినేజీలను యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని అన్నారు.

వరద బాధితులను ఆదుకోవాలి

వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని ఉమ్మడి వరంగల్ జనసేన పార్టీ నాయకుడు మేరుగు శివకోటియాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ వరద బాధితులకు మంత్రులు, ఎమ్మెల్యేల హామీలు కంటి తుడుపు కాకూడదన్నారు. వరంగల్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు వరదల్లో 20మంది మృతి చెందడం, 12మంది గల్లంతవడం బాధాకరం అన్నారు. వరదల్లో మృతి చెందిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా, నష్టపోయిన వారికి తక్షణ సాయంగా రూ.25వేలు అందించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



పార్టీలో చేరిన వారితో దొంతి మాధవరెడ్డి

ఖానాపురం : మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన వార్డు సభ్యులు అజ్మీరా రాజు నాయక్, జెర్రిపోతుల రాధికఅజయ్, బానోత్ శ్రీనివాస్ ఆదివారం దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీకి రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎడ్ల జగన్‌మోహన్‌రెడ్డి, శాఖమూరి హరిబాబు, నాయకులు వెంకటప్రసాద్‌రావు, శాకమూరి ముకేష్, ముస్తఫా, ఉపేందర్, రాములు, రవి, సంపత్ పాల్గొన్నారు.

కూలి రేట్లు పెంచాలని వినతి



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లిలో కూలి రేట్లు పెంచాలని కోరుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా సమ్మయ్య ఉపసర్పంచ్ జమాండ్ల చంద్రమౌళికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. నాయకులు బస్కి మొగిలి, ఆవరణధీర్, కొమ్మాలు, జన్ను సాంబయ్య, ఉల్లెరావు ఎల్లమ్మ, మహేశ్వరి, సోన బోయిన సరోజన, మౌనిక, కొమురమ్మ, భాస్కర్, సూరయ్య, తదితరులు ఉన్నారు.

ఫ్రీజర్ బాక్సులు అందుబాటులోకి తేవాలి



మాట్లాడుతున్న ఎల్లగౌడ్

ఖానాపురం : గ్రామ పంచాయతీకి దాతలు అందించిన ఫ్రీజర్ బాక్సులు అందుబాటులో లేకపోవడం బాధాకరమని ఆదివారం యువజన కాంగ్రెస్ బుధరావుపేట అధ్యక్షుడు మోడెం ఎల్లగౌడ్ కోరారు. గ్రామంలో ప్రమాదవశాత్తు ఎవరైనా మృతి చెందితే వారి కోసం బయటి ప్రాంతాలు, ఇతర గ్రామాల నుంచి ఫ్రీజర్ బాక్సులు తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ఫ్రీజర్ బాక్స్‌ను అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. సమావేశంలో మహేష్, హరీష్, వినోద్, శంకర్, శివ, వంశీ, మహేష్, నవీన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

సంగెం : తమకు కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని కోరుతూ మండలంలోని నార్లవాయి మున్నూరుకాపు సంఘం నాయకులు ఆదివారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మంజూరు ఇచ్చినట్లు ఉపసర్పంచ్ మాదినేని కోటి తెలిపారు.

విద్యుత్ వైర్ చోరీ

పర్వతగిరి : మండల కేంద్రానికి చెందిన ఇస్లావత్ కమలమ్మ తన వ్యవసాయ బోరు నుంచి స్టార్టర్ వరకు శనివారం పది మీటర్ల విద్యుత్ వైరు బిగించి, ఇంటికి వెళ్లారు. ఆదివారం ఉదయం పనికి వెళ్లగా విద్యుత్ వైరు కనిపించలేదు. గతంలో కూడా ఇలాగే విద్యుత్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారని తెలిపారు. ఈ విషయమై ఆదివారం పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న బాధ్యులు

నర్సంపేట : మానవ, బాలల అక్రమ రవాణాను సమాజంలోని ప్రతీ ఒక్కరు వ్యతిరేకించాలని స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎఫ్‌ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ సహకారంతో ప్రపంచ మానవ (బాలల) అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పట్టణంలోని విజ్‌డమ్ పాఠశాల హాస్టల్ బాలబాలికలతో ర్యాలీ, అవగాహన చేపట్టగా ర్యాలీని పాఠశాల డైరెక్టర్ జావిద్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో ప్రభాకర్ మాట్లాడారు. మానవ, బాలల అక్రమ రవాణా నేరమని ఆయన అన్నారు. ఈ అక్రమ రవాణాను నిరోధిద్దాం, అరికట్టడానికి అందరం కృషి చేస్తామని తెలిపారు. అక్రమ రవాణాకు మహిళలు, ఆడపిల్లలే ఎక్కువగా గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అపరిచిత వ్యక్తుల ఆకర్షణీయమైన మాయమాటలు, ప్రలోభాలకు ఆడపిల్లలు, మహిళలు గురి కాకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండి ఎవరి మీదైనా అనుమానం వస్తే చైల్డ్‌లైన్–1098, పోలీస్ డయల్–100 హెల్ప్ లైన్ నంబర్లకు ఫోన్ చేసి రక్షణ పొందాలన్నారు. అనంతరం 'అక్రమ రవాణాకు సంబంధించిన ఊహల ఉయ్యాలలో ఊగకు ఊరు దాటి పోకు, నీ బంగారు భవితకు సూక్తులు, అన్యాయానికి అదరకు ఎదిరించు, మానవ, బాలల అక్రమ రవాణాను అరికట్టు' అనే వాల్ పోస్టర్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు, ఉపాధ్యాయులు సుమన్, ఆంజనేయులు, మధు, ఖాజాపాషా, హారిక, అనూప, హాస్టల్ బాలబాలికలు పాల్గొన్నారు.

ఆయకట్టు సాగుకు నీరు విడుదల



సాగు నీటిని విడుదల చేస్తున్న సర్పంచ్ మల్లయ్య, ఏఈ సురేష్, రైతులు



కుంగిన చెరువు కట్ట

- కుంగిన కట్ట..అధికారుల పరిశీలన

చెన్నారావుపేట : చెన్నారావుపేట మండలంలోని శివారు కోపాకుల చెరువు కింది ఆయకట్టు సాగు కోసం నీటిని ఆదివారం సర్పంచ్ కుండె మల్లయ్య, ఐబీ ఏఈ సురేష్‌తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వానాకాలం సాగు కోసం రైతులు వరి నాట్లు వేసుకోవడానికి మైసమ్మకు పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశామన్నారు. రైతులు నీటిని వృథా చేయకుండా పంటల కోసం ఉపయోగించుకోవాలన్నారు.

కుంగిన కట్ట

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోపాకుల చెరువు కట్ట కుంగింది. కాగా కట్టను అధికారులు పరిశీలించారు. ఉన్నత స్థాయి అధికారులకు నివేదిక పంపించి తక్షణమే మరమ్మతు చర్యలు చేపడుతామని వారు తెలిపారు. కార్యక్రమంలో రాజు, జున్నూతుల మహేందర్, నీరటిలు, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



చెన్నారావుపేట: సాయం అందిస్తున్న యువకులు



దుగ్గొండి: సాయం అందజేస్తున్న మెపా నాయకులు



ఖానాపురం: నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

వర్ధన్నపేట : మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కక్కెర్ల రాజమల్లమ్మ ఆదివారం మృతి చెందింది. కాగా రాజమల్లమ్మ మృతదేహాన్ని పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేష్‌ఖన్నా సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.3,000 నగదు, 50 కేజీల బియ్యం అందజేశారు. తాళ్లపెల్లి రాజేంద్రప్రసాద్, యాదగిరి, వెంకన్న, రమేష్ పాల్గొన్నారు.

మెపా ఆధ్వర్యంలో..

దుగ్గొండి : మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన నెదురు రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబ సభ్యులకు ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.11వేల ఆర్థికసాయాన్ని ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో మెపా జిల్లా ఉపాధ్యక్షుడు దండు చిరంజీవి, పెండ్యాల కృష్ణ, దండు నర్సయ్య, చొప్పరి శోభన్‌బాబు, నేదురు రాజేందర్, ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

కండక్టర్‌కు ఆర్టీసీ అధికారుల పరామర్శ

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో నర్సంపేట ఆర్టీసీ కండక్టర్ కొమ్ముల సురేందర్‌ను ఆదివారం డిపో మేనేజర్ విజయమాధురి, అసిస్టెంట్ మేనేజర్ మాధవి, ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్ రవీందర్ పరామర్శించారు. సురేందర్ ఇటీవల విధుల్లో భాగంగా కరీంనగర్‌కు వెళ్తుండగా బస్సు చెట్టుకు ఢీకొంది.దీంతో అతను తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు.

గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో..

చెన్నారావుపేట : మండలంలోని జల్లీ గ్రామానికి చెందిన దొనికన నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో రూ. 5వేలు సాయం అందించారు. అధ్యక్షుడు చీకటి రాజశేఖర్, పులి రమేష్, గంధం లెనిన్, ఆరెల్లి రాజు, అనురూత్, అజిత్, రాఖేష్ ఉన్నారు.

పరామర్శ

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటకు చెందిన వెంకన్న అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్ పరామర్శించారు. మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నాయకులు మౌలానా, మురళి, రవి, పసునూరి వెంకటేశ్వర్లు, రవి, తదితరులు పాల్గొన్నారు.



నల్లబెల్లి: సమ్మెలో పాల్గొన్న కార్మికులు



సంగెంలో..



దుగ్గొండి: దీక్ష వద్ద ఎంఎస్‌పీ నాయకుల మద్దతు

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

జిల్లా వ్యాప్తంగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం సైతం కొనసాగింది. ఈ సందర్భంగా ఖానాపురంలో 25వ రోజు ఆకృతిలో కూర్చుని నిరసన తెలిపారు. జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఎంఎస్‌పీ నాయకులు సంఘీభావం ప్రకటించారు.

– సాక్షి నెట్ వర్క్



నెక్కొండ: గేదెకు వినతిపత్రం అందించి నిరసన తెలుపుతున్న జీపీ కార్మికులు



25వ ఆకృతిలో నిరసన తెలుపుతున్న కార్మికులు



నర్సంపేట రూరల్: దున్నపోతుకు వినతి..



చెన్నారావుపేట: సమ్మెలో పాల్గొన్న కార్మికులు

అభివృద్ధి పనులకు సహకరిస్తాం..

వర్ధన్నపేట : వర్ధన్నపేటలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటునకు మున్సిపాలిటీ నుంచి రూ.50లక్షలు మంజూరయ్యాయి. దీంతో కూడలిలో చేపట్టనున్న అభివృద్ధికి అన్నివిధాల సహకరిస్తామని అంబేడ్కరిజం జేఏసీ చైర్మన్ తుమ్మల శ్రీధర్ అన్నారు. వర్ధన్నపేట పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి 30 సంవత్సరాలు పూర్తి కావడాన్ని పురస్కరించుకుని ఆదివారం అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తుమ్మల శ్రీధర్ మాట్లాడుతూ.. 30 ఏళ్ల క్రితం గ్రామ పెద్దలు వర్ధన్నపేటలో గాంధీ, నెహ్రూ విగ్రహాలను ఏర్పాటు చేసి అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయకపోవడంతో యువకులంతా ఏకమై గ్రామ గ్రామాన భిక్షాటన చేసి జమ చేసిన డబ్బులతో ఏర్పాటు చేశామన్నారు. తుమ్మల రమేష్‌బాబు, గడ్డం కుమారస్వామి. కొండేటి బాబు, తుమ్మల సామ్యేల్, జలగం భిక్షపతి కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.